# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 30 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


# తెలంగాణపై కేంద్రం వివక్ష

## కొత్తకొండ ఆలయ పాలక మండలి త్వరలో ఏర్పాటు

**తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పట్ల కృతజ్ఞతతో ఉండాలి .. కుల గణన దాదాపు పూర్తయింది**



వివరాలు 2లో

**భీమదేవరపల్లి, నవంబర్ 29 (నినాదం న్యూస్):** మాస శివరాత్రి సందర్భంగా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కొత్తకొండ లో కొండ పైన ఉన్న పురాతన వీరభద్ర స్వామి ఆలయానికి 10 లక్షలతో మెట్ల మార్గానికి శంఖుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. కొత్తకొండలో నూతన పల్లెదవాఖానను ప్రారంభించారు. శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా భద్రకాళి సామెత వీరభద్రస్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణఅన్నిరకాలుగా అభివృద్ధి చెందాలని, మంచి వర్షాలతో, ప్రకృతితో, వ్యవసాయం, పరిశ్రమలు, ఆర్థిక ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలకు అన్నిరకాలుగా ప్రయోజనాలు కలగాలని ఆ దేవుడిని కోరుకున్న ప్రభుత్వం తరపున అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి అన్నారు.

### మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో

## డెంగ్యూ, మలేరియా జ్వరాలపై

# అవగాహన



**గరిడేపల్లి, నవంబర్ 29 (నినాదం న్యూస్ ):** మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగ్యూ,మలేరియా జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిఎస్సి డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమం రావెలో భాగంగా డెంగ్యూ, మలేరియా జ్వరాలపై కారణాలు, లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైరస్ సోకినా దోమ ద్వారా డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుందని,వైరస్ వెస్ట్ నైల ఇన్ఫెక్షన్ మరియు పసుపు జ్వరంకీ కారణమై వైరస్ వల్ల సంభవిస్తుందన్నారు. అధిక జ్వరం,తలనొప్పి,కాలు వెనక నొప్పి,కండరాల నొప్పి,అలసట వికారం,వంతులు,చర్మంపై దద్దులు తెలికపాటి రక్తస్రావం తగు లక్షణాలు ఉంటాయ న్నారు. మలేరియా జ్వరం ప్లాస్మోడియం ప్రోటోజో వాన్ పరన్నాజీవి వల్ల మరియు అనాఫిల్లిస్ ఆడ దోమ ద్వార వ్యాపిస్తోందన్నారు. పిల్లలు మరియు గర్భిణి స్త్రీలు అత్యధికంగా అనారోగ్యాలకు గురై,మరణాల రేటు సంభవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్సీ డిగ్రీ విద్యార్థినీలు గీతికా, హిరణ్మయి,హరిణి,నందిని, కృష్ణవేణి,మేఘన,శ్రీవర్తిని లావణ్య,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



**చింతపల్లి, నవంబర్ 29 (నినాదం న్యూస్)** గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరిన బిజెపి కార్యకర్తలను ప్రభుత్వం అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గు చేటని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. హైద్రాబాద్ లోని మాసబ్ ట్యాంక్ గురుకుల విద్యార్థుల సమస్యలపై బిజెపి ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీ మోర్చా నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి శ్రేణులను శుక్రవారం ముందస్తు అరెస్టులు , గృహనిర్బంధం చేయడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వా మ్యంలో ప్రజల గొంతుక వినిపించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని ఆయన అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్ ,ఏస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి నల్ల సైదులు,బిజెపి మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్,బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్,గడ్డి మహేందర్,కొరపాక శ్రీకాంత్,వంశి తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ దీక్ష తెలంగాణ సమాజాన్ని కదిలించింది

- ఆధిపత్య పార్టీలచే జై కొట్టిన ధీరుడు
- చెరిపేస్తే చెరిగేది చరిత్ర కాదు
- ఆంధ్ర కుట్రలను చేదించాం
- గాంధేయ మార్గంలో తెలంగాణను సాధించాం
- కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చూడాలనుకుంటున్నారు: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి





**సూర్యాపేట ప్రతినిధి, (నినాదం న్యూస్):** కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ సమాజాన్ని కదిలించిందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం దీక్ష దివాస్‌లో భాగంగా పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయినటువంటి తెలంగాణ కోసం 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి డిసెంబర్ 9న రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం కానున్నదని కేంద్ర ప్రభుత్వం నుండి ప్రకటన తెప్పించిన శక్తిమంతుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆంధ్ర పెత్తందారులు తెలంగాణ రాష్ట్రాన్ని ఆపడానికి ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ మొక్కవోని ధైర్యంతో రాష్ట్ర ప్రజలను ముందుకు నడిపాడని చెరిపేస్తే చెరిగేది చరిత్ర కాదని స్పష్టం చేశారు. కోట్ల గొంతుకలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఆయన చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ ,టిడిపి, బిజెపి నాయకులు ఏ ఒక్కరు కేసీఆర్‌కు మద్దతు ఇవ్వలేదని గుర్తు చేశారు. అయినా సరే కేసీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసి36 రాజకీయ పార్టీలను కూడ గట్టి ఆధిపత్య రాజకీయ పార్టీలచే జై కొట్టించారని తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీల పథకాలని హామీ ఇచ్చి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుంట మీనమేషాలు లెక్కిస్తునారని అన్నారు. తిరిగి తెలంగాణలో చంద్రబాబు నాయుడు కుట్రలు చేస్తున్నారని వారిని తిప్పి కొట్టే సమర్థత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాత్రమే ఉందని తెలిపారు. తెలంగాణ ప్రజలు తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రతిఒక్కరూ ఆకాంక్షిస్తు న్నారని అన్నారు. సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యుడు పడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,జడ్పీ చైర్ పర్సన్ గుజ్జదీపిక యుగంధర్ రావు, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, పుట్ట కిషోర్, కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో

## దీక్ష చేయనవారు లేరు

**స్వాతంత్ర్యం పాల్గొన్నంత గొప్ప రాష్ట్ర సాధనలో పాల్గొంటే : మాజీ మంత్రి హరీశ్‌రావు**

వివరాలు 2లో



### కేసీఆర్ పోరాటం ఎప్పటికీ

## గుర్తుండిపోతుంది

**ఎర్రబెల్లి దయాకర్‌రావు**

వివరాలు 2లో



## సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో

# దీక్ష చేయనవారు లేరు

### స్వాతంత్ర్యం పాల్గొన్నంత గొప్ప రాష్ట్ర సాధనలో పాల్గొంటే : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్దిపేటలో దీక్ష చేయని మనిషే లేడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం నమోదైందని హరీశ్‌రావు అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.

## కేసీఆర్ పోరాటం ఎప్పటికీ

# గుర్తుండిపోతుంది

### ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్:** కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.

## పార్లమెంట్ శీతాకాల

# సమావేశంలో ఆందోళనలు

### సోమవారానికి సమావేశాలు వాయిదా

**న్యూఢిల్లీ:** భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడిరది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

# కొత్తకొండ ఆలయ పాలక మండలి త్వరలో ఏర్పాటు





### కేంద్రం తెలంగాణపై వివక్ష చూపుతుంది

### తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పట్ల కృతజ్ఞతతో ఉండాలి

### కుల గణన దాదాపు పూర్తయింది

**భీమదేవరపల్లి నవంబర్ 29 (నినాదం న్యూస్)** మాస శివరాత్రి సందర్భంగా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కొత్తకొండ లో కొండ పైన ఉన్న పురాతన వీరభద్ర స్వామి ఆలయా నికి 10 లక్షల రూపాయలతో మెట్ల మార్గానికి శంఖు స్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం కొత్తకొండ లో నూతన పల్లె దవా ఖానను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభా కర్.. శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా భద్రకాళి సామెత వీరభద్రస్వామి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రకా లుగా అభివృద్ధి చెందాలని , మంచి వర్షాలతో ,ప్రకృతితో ,వ్యవసాయం ,పరిశ్రమలు ,ఆర్థిక ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలకు అన్ని రకాలుగా ప్రయోజనాలు కలగాలని ప్రజలు ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని కోరుకున్నప్రభుత్వం తరపున అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నాం.ఇప్పటికే 2 లక్షల వరకు రుణమాఫీ జరిగింది.. కుటుంబ నిర్ధారణ పూర్తై 2 లక్షల లోపు రుణ మాఫీ ఉన్న వారు 4 లక్షల మందికి రేపు రుణమాఫీ జరుగుతుంది. ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కి గ్యాస్అందిస్తున్నాం. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందిత్వరలోనే రేషన్ కార్డులు వస్తాయి.రాష్ట్రంలో ఎక్కడైనా హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ అయితే అధికారులే బాధ్యత వహిం చాలి అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్థానిక అధికారులతో మండల జిల్లా కమిటీ వేయడం జరిగింది.అధికారులు, ప్రజా ప్రతినిధులు విధిగా గురుకుల హాస్టల్ లు సందర్శించాలి. విద్యార్థులను మన పిల్లలాగా చూస్కునే బాధ్యత మన అందరిదీ.అన్ని గురుకుల హాస్టల్ లలో కాస్మొటిక్ ,డైట్ చార్జీలు పెంచాం.ఉపాధి హామీ ద్వారా పాఠశాల ఆవరణలో పరిశు భ్రంగాఉంచుకోవాలి.దీక్షా ధివాస్ పేరుతో బి ఆర్ ఎస్ చేస్తుందినిమ్మరసం తాగి దీక్ష విరమిస్తే ఆ కాడ ఉస్మానియా విద్యార్థి లోకం ఉద్యమాన్ని ఎత్తుకున్నారు.. ఈ దినం రాజకీ యంగా విమర్శలు చేయను..ఒకసారి ఆత్మవిమ ర్శ చేస్కోవాలి. మేము తెలంగాణ ఎంపీలుగా తెలంగాణ సాధనలో ఏ పాత్ర పోషించామో తెలంగాణ ఇవ్వాలని దృఢ సంకల్పం సోనియా గాంధీ కి లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదా...?సోనియా గాంధీ పట్ల అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞత తో ఉండాలి.బీజేపీ నాయకులు జవాబు చెప్పాలి.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇక్కడి ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష.కానీ బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి.తల్లిని చంపి బిడ్డను ఎత్తుకుపోయారు అంటే ఎందుకు స్పందిం చలేదు. తెలంగాణ సాధించడం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారు.తెలంగాణ పోరాటం దశాబ్దాలుగా జరిగింది. అలాంటి తెలంగాణ సోనియా గాంధీ నిర్ణయం మేరకు ఆనాడు పార్లమెంటు లో బిల్లు పెడితే తలుపులు మూసి తల్లిని చంపి బిడ్డను ఎత్తుకు వెళ్ళారు అని చెప్పారు.తెలంగాణ దేశద్రోహు లుగా వ్యవహరించారని అన్నారు.చీము నెత్తురు ఉన్న బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు అది తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని ఎందుకు చెప్పడం లేదు.తెలంగాణ కు కేంద్ర బడ్జెట్ లో ఎందుకు వివక్ష చూపిస్తున్నారు.ప్రధాని తో సమావేశమైన తెలంగాణ ఎంపీలు ఆ విషయం ఎందుకు చెప్పలేదు.ఇక్కడ వరదలు వచ్చి 10 వేల కోట్ల తీవ్ర నష్టం వాటిల్లితే ముష్టి 400 కోట్లు ఇచ్చారు.తెలంగాణ ప్రయోజనాలను కాపడుతాంరాష్ట్ర ఆర్థిక ఇబ్బందులుఉన్నప్పటికీ కటోతారీఖునేజీతాలువేస్తున్నాం.కులగణనసర్వేజ రుగుతుంది.దాదాపు పూర్తి కావచ్చింది.ఎక్కడైనా పెండింగ్ ఉంటే స్పెషల్ డ్రైవ్ పెడతాం.. వాళ్ళు వివరాలు నమోదు చేసుకోవాలి..కొత్తకొండ ఆలయ పాలక కమిటీ త్వరలోనే ఏర్పడుతుంది. .ఎన్యుమారెటెర్స్ కి పిలిచి మీ వివరాలు నమోదు చేసుకోవాలి. ఎవరికెంతో వారికంత ఉంటే భవిష్యత్ లో న్యాయం జరుగుతుంది అని అన్నారు.

## ప్రభుత్వ ఏర్పాటుపై

# సానుకూల చర్చలు

### రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం : ఏక్‌నాథ్ షిండే

**ముంబై):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడిరచారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడిరచారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిరచారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోను న్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకు న్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

## 13 రోజుల తరువాత మళ్లీ తెరచుకున్న పాఠశాలలు

**ఇంఫాల్:** కుకీ, మైతీ జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రంలో భారీగా సైనికులను కేంద్ర ప్రభుత్వం మోహరించింది. ఈ నేపథ్యంలో ఇంఫాల్, జిరిజామ్ జిల్లాల్లో గత 13 రోజులుగా మూతబడిన పాఠశాలలు, కాలేజీలు తిరిగి తెరచుకున్నాయి. శుక్రవారం నుంచి రెగ్యులర్ తరగతులు ప్రారంభిస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ వెల్లడిరచింది. దీంతో ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు పునఃప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా నిరుగప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో ఈ నెల 16న మళ్లీ హింస చెలరేగింది. అల్లరి మూకలు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లకు నిప్పంటించాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇంటిపై దాడి చేయడానికి యత్నించాయి. కర్ఫ్యూ విధించినా ఇండ్లను దగ్ధం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఇంఫాల్ లోయలో తీవ్ర అశాంతి నెలకొంది. దీంతో ఇంఫాల్ వ్యాలీలోని 5 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలను నవంబర్ 23 వరకు మూసివేసి ఉంచుతామని అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కక్చింగ్ జిల్లాలలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలన్నీ మూతబడి ఉంటాయని చెప్పారు. దానిని శుక్రవారం వరకు పొడిగించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సైన్యాన్ని మోహరించింది. దీంతో కేంద్ర బలగాల మొత్తం కంపెనీల సంఖ్య 288కు చేరింది.

ఒంటరి మహిళపై మారణాయుధాలతో దాడి చేసిన

# కేసులో 14 మందికి జైలు శిక్ష

**కొమురంభీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 29(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటలా పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యంపేట్ గ్రామానికి చెందిన ఒక మహిళపై మారణాయుధాలతో దాడి చేసిన కేసులో 14 మందికి మూడు సంవత్సరాల చొప్పున జైలు శిక్ష, 7000 రూపాయల చొప్పున జరిమానా, విధిస్తూ ఆసిఫాబాద్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె . యువరాజ్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసు సంబంధించిన వివరాలను ఎస్పీ వివరించారు. కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన గాదిరెడ్డి నాగమణి ఇంటి ఆవరణలో గల ఖాళీ స్థలం గురించి గత 20 సంవత్సరాలుగా కస్తూరి సత్యనారాయణ తో గొడవలు జరుగుతున్నవి. ఈ విషయంలో గతంలో కేసు కూడా అయినది. ఖాళీ స్థలంలో గాది రెడ్డి నాగమణి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టారు.



2021 ఫిబ్రవరి 5న ఇంటిలో ఎవరూ లేని సమయంలో కస్తూరి సత్యనారాయణ , కస్తూరి కృష్ణ చైతన్య,కస్తూరి వంశీకృష్ణ, పూల మధుకర్,సాయి తేజ, కస్తూరి దుర్గయ్య,కస్తూరి సంతోష్, ధోని శ్రీధర్,గోలేటి విశ్వనాథ్, లక్ష్మీ కళావతి, పద్మ, అంకుబాయి, నాగరాజు, కలిసి సమావేశం నిర్వహించుకొని రావి శ్రీనివాస్ ప్రోత్బలంతో ఎవరు లేని సమయంలో మారణాయుధాలతో ఆమెపై దాడి చేయడం జరిగిందని తెలిపారు.ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఆంజనేయులు(కౌటాల ఎస్సై), కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.ఆసిఫాబాద్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ , కాగజ్నగర్ సబ్ డివిజన్ సబ్ కోర్ట్ ఇన్చార్జ్ సిందే బాలాజీ ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టులో 14 మంది నిందితులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవీఎస్ ప్రసాద్ వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి కె.యువరాజ్ నేరం రుజువు కావడంతో నిందితులకు ప్రతి ఒక్కరికి మూడు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 7,000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ తెలిపారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ చేసి న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు. ఈ కేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పిపి జీవీస్ ప్రసాద్, కాగజ్నగర్ డి.ఎస్.పి రామానుజన్ , కౌటాల సీఐ ఎం రమేష్, కౌటాల ఎస్ఐ మధుకర్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ , కాగజ్నగర్ సబ్ డివిజన్ సబ్ కోర్ట్ ఇన్చార్జ్ షిండే బాలాజీ ఏఎస్ఐ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## పులి దాడిలో మహిళ మృతి

### -ఫారెస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగిన బంధువులు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 29(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. పెద్దపులి దాడిలో మహిళ మృతి చెందిన ఘటన కలకలం సృష్టించింది. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ లో శుక్రవారం తెల్లవారుజామున గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (21) పొలంలో పత్తి తీయడానికి కూలీపని కోసం వెళ్లగా పెద్దపులి ఒక్కసారిగా దాడి చేసింది. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న తోటి కూలీలు కేకలు వేయడంతో పులి అక్కడి నుంచి సమీప అడవిలోకి పారిపోయింది. తోటి కూలీలు కేకలు వేసినప్పటికీ ఆమెపైపులి తీవ్రంగా దాడి చేసి గాయపరిచింది. రక్తపు మడుగులో అపస్మార స్థితిలో పడి ఉన్న లక్ష్మి ని చికిత్స కోసం కాగజ్నగర్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లుగా దాక్టర్లు నిర్ధారించారు. కాగజ్నగర్ అటవీ కార్యాలయం ముందు మృతురాలి బంధువులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. మృతురాలి కుటుంబానికి 10 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఇప్పించేందుకు తమ వంతు సహకారం చేస్తామని అటవీ ఉన్నత అధికారులు చెప్పడంతో మృతురాలు బంధువులు ధర్నా విరమించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పులి దాడితో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



# నిరుద్యోగ విజయోత్సవ సభ విజయవంతం చేయండి

**సుల్తానాబాద్, నవంబర్ 29 (నినాదం న్యూస్):** నిరుద్యోగ విజయోత్సవసభను విజయవంతం చే యాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణరావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. డి సెంబర్4 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటన నేపథ్యంలో జన సమీకరణ, తదితర అంశాలపై పెద్దపల్లి జిల్లా ఎలి గేడు మండలం శివపల్లి గ్రామం లోని



ఎమ్మెల్యే ని వాసం, సుల్తానాబాద్ పట్టణంలోని నరహరి ఫం క్షన్ హాల్లో ఓదెల,ఎలిగేడు,సుల్తానాబాద్,జూల ప ల్లి మండలాల ముఖ్య నాయకులతో సమీక్షా స మావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4న పెద్దపల్లి లో జరగబో యే నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభకు సీ ఎం రేవంత్ రెడ్డి హాజరైతారని,సభను విజయవం తం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్



**గోదావరిఖని నవంబర్ 29 (నినాదం న్యూస్ ):** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్. పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ ఎయిర్పోర్ట్ ఐకెపి కేంద్రంలోని, రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ పథకాల గురించి వారికి వివరించడం జరిగింది.

# జిల్లాస్థాయి శ్రీమద్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్, నవంబర్ 29 ( నినాదం న్యూస్ ) :** పెద్దపల్లి జిల్లా స్థాయి శ్రీమద్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఆరుగురు ఇండి యన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం సుల్తా నాబాద్పట్టణ కేంద్రం ఎస్సీఆర్ గార్డెన్ లో గీతా జ యంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వ ర్యంలో జరిగిన శ్రీమద్ భగవద్గీత శ్లోక కంఠస్థ పో టీలకు స్థానిక ఇండియన్పబ్లిక్ పాఠశాల విద్యా ర్థులు




స్మితిక శ్రీ మూడవ తరగతి, సంజన శ్రీ ఐద వ తరగతి, టి సాయి చరణ్ ఆరవ తరగతి, ఈ. శ్రీ నిత్య ఆరో తరగతి,ఈ. అక్షయ ఎనిమిదో తరగతి, టి. సాహిత్య తొమ్మిదవ తరగతి విద్యార్థులు మం డల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థా యికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పా ఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినంది ంచారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు పంపిణీ

**రాయికల్, నవంబర్ 29( నినాదం న్యూస్ ) :** రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామానికి చెందిన కుంచపు లక్ష్మి కేడీసీసీ బ్యాంక్ ఖాతాదారురాలు ఇటీవల మృతి చెందగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మార్కండేయ మృతురాలి భర్త భూమయ్యకు శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,సురక్ష బీమా పాలసీలను వినియోగిం చుకోవాలని కోరారు. ఫిక్స్ డిపాజిట్ లపై 7.60 శాతం నుండి 8.10 శాతం వరకు అత్యధిక వడ్డీని ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ, బ్యాంకు సిబ్బంది రమ్య, సింగిల్ విండో సీఈఓ ఉపేందర్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం

**మంథని నవంబర్ 29 (నినాదం న్యూస్):** వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అధారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే



సేకరించిన భూమిని జాతీయ రహదారుల అధారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను జాతీయ రహదారుల అధారిటీ నేడు ప్రారంభించిందని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**-తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి**
**-ప్రభుత్వ బాలికల హైస్కూల్ ను తనిఖీ నిర్వహించిన తహసిల్దార్**

**సుల్తానాబాద్, నవంబర్ 29 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యతమైన ఆహారాన్ని అందించా లని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ను ఎంఈ ఓ ఆరెపల్లి రాజయ్య తో కలిసి సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, తాహసిల్దార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం అందిం చాలని అన్నారు. అలాగే వారానికి రెండుసార్లు కోడి గుడ్లు విద్యార్థులకు అందించాలని, ఉప్పు, కారం, పప్పు బి య్యం పరిశీలించి వారికి ఇబ్బందికి సూచనలు చేశా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు ఉచిత ఫిజియో థెరపీ



**పెద్దపల్లిప్రతినిధి, నవంబర్29( నినాదం న్యూస్):** జిల్లా ఆసుపత్రిలో వయోవృద్ధులకు ఉచిత ఫిజియో థెరపీ సేవలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వివిధ రకాల నొప్పులతో బాధపడేవారు వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ఉపయోగించుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**రైతు పండుగ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం....**

రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగ మహాసభ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాలోని14 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలోని గుండారం, ముత్తారం, గుంజ పడుగు, రత్నాపూర్, ఎలిగేడు, తెలుకుంట, రాఘవ పూర్, కాట్నపల్లి, శ్రీరాంపూర్, ఓదెల, బ్రాహ్మణపల్లి, ఎలకలపల్లి, మేడిపల్లి, బోట్ల వనపర్తి రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని రైతులు తమ సమీపంలో ఉన్న రైతు వేదికల కు తరలివచ్చి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం**

వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163జి నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అధారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అధారిటీ అప్పగించామని పేర్కొన్నారు. మంథని మండలం కన్నాల, పందులపల్లి ప్రాంతంలో ట్రెంచ్ కటింగ్ పనులను ప్రారంభమైనట్లు తెలిపారు జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే..

**మెట్ పల్లి, నవంబర్ 29(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెరచాటున రాజకీయాలు చేయడంలో వారికి పెట్టింది పేరని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం లేకనే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ, రాష్ట్రాల అభివృద్ధిని పక్కనపెట్టి మత రాజకీయాలను చేయడం మాత్రమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను విడగొట్టే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అనుగుణంగా పాలనను అందించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైనందునే మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో తక్కువ సీట్లకు పరిమితం చేసి ప్రజలు జలక్ ఇచ్చారని గుర్తు చేశారు. ఇక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఇవ్వకుండా ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా చేసిన విషయం మర్చిపోవద్దన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పనిచేసిన విషయం ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. కాగా అధికార దాహంతో స్వార్థ రాజకీయాలు చేస్తే ఏ పార్టీకైనా ప్రజల్లో విశ్వాసం ఉండకుండా పోతుందని, ఈ విషయాన్ని బీజేపీ పార్టీ గుర్తుంచుకోవాలని హితువు పలికారు.

# సభా స్థలిని పరిశీలించిన కలెక్టర్



**పెద్దపల్లిప్రతినిధి, నవంబర్- 29( నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పెద్ద కల్వల సబ్ స్టేషన్ సమీపంలో జరుగుతున్న సభా వేదిక ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. డిసెంబర్ 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లికి రానున్న సంగతి తెలిసిందే. సభా స్థలి వద్ద వాహనాల పార్కింగ్ చేసేందుకు ఎంపిక చేసిన స్థలం పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి హారతి ఏర్పాట్లు పరిశీలన



**ధర్మపురి, నవంబర్ 29(నినాదం న్యూస్):** నేడు జరిగే గోదావరీ హారతి కార్యక్రమం కోసం నది తీరం లో కార్యక్రమ యొక్క ఏర్పాట్లను శుక్రవారం నిర్వాహకులు పరిశీలించారు. గోదావరి హారతి కార్యక్రమంలో ఎతిషే శ్వరానంద స్వామి, గోదావరీ, హారతి వ్యవస్థాపక అధ్యక్షులు పొల్సాని మురళి దార్ రావు పాల్గొంటున్నారని రాష్ట్ర కో కన్వీనర్ దమేరా రాంసు దకార్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్,బెజ్జరపు లవన్, గాజు భాస్కర్, సంగి శేఖర్ కందల నరసింహ మూర్తి, సురేంద్ర మోహన్, శివ లింగం లక్ష్మి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**మల్లాపూర్, నవంబర్ 29(నినాదం న్యూస్) :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణినికి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్ర భవనానికి రూ.12 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని సాతారం గ్రామంలో ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం చేసిన రూ. 5లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గోర్రెపల్లి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి చెరువు ఆయకట్టును పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వహాకులకు సూచించారు. ఈయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంతడుపు పుష్పాలత- నర్సయ్య, నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్ నల్ల బాపురెడ్డి, మరిపెల్లి సత్తమ్మ- మల్లయ్య, ఆనంద్ గౌడ్, జీవన్ రెడ్డి గోపిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమానికి ఊపిరిపోసింది కేసీఆర్ దీక్షనే

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమానికి ఊపిరిపోసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో దీక్షా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో





ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షతో పోరాడారన్నారు. 'తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకొచ్చారన్నారు. నాటి దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున లేచిందంటూ అధినేత కేసీఆర్ మడమ తిప్పని పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి. భూక్య జంపన్న, జిల్లా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటీసీలు, ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

- విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్

**కోదాడ,నవంబర్ 29 (నినాదం న్యూస్) :** పదవ తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ సూచించారు. ఈరోజు హుజూర్నగర్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం క్లాసులోకి వెళ్లి హాజరు రిజిస్టర్ పరిశీలించి విద్యార్థుల కనీసం సామర్థ్యాలను పరిశీలించారు ఫిజిక్స్ నందు విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల నందు ప్రతి విద్యార్థి డిస్టిక్షన్ తో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని అన్నారు. తదుపరి కలెక్టర్ వంటగదిని పరిశీలించి వంటగది ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలని వంట పాత్రను డిటర్జెంట్ తో శుభ్రంగా



చేసుకోవాలని వంట తయారు చేయు మహిళలు చేతులను శుభ్రంగా కడుక్కొని వంట చేయాలని, వంట చేయుటకు పరిశుభ్రమైన నీటిని వాడాలని, బియ్యంలో పురుగులు ఉన్నాయో లేవో పరిశీలించిన తదుపరి మాత్రమే వంటకు ఉపయోగించాలని, బియ్యాన్ని ఎల్లప్పుడూ వెలుతురు తగిలే విధంగా నిలువ చేసుకోవాలని సూచించి బియ్యాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్కంబ్ క్రీడలతో విద్యార్థులకు మరింత గుర్తింపు

- మండల విద్యాధికారి గురువారావు

**చౌటుప్పల్, నవంబరు29 (నినాదం న్యూస్) :** మల్కంబ్ క్రీడలతో విద్యార్థులకు మరింత గుర్తింపు వస్తుందని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ వారు కల్వకుర్తి మండలం రఘుపతిపేట నిర్వహించిన మల్కంబ్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైన ట్రినిటి పాఠశాల విద్యార్థులకు శుక్రవారం విద్యాధికారి మెడల్స్, ఛాంపియన్షిప్ బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామం, పౌష్టికాహారం తప్పనిసరి అన్నారు. ఈ రోజులలో చాలా పాఠశాలలు విద్య మీదనే ఏకాగ్రత చేస్తూ మెదడు ఇచ్చిన ఆజ్ఞలను శరీర భాగాలు అనుకరించలేని పరిస్థితులు విద్యార్థులకు వచ్చిందని కానీ ట్రినిటి విద్యాసంస్థ చదువుతోపాటు క్రీడలను తప్పనిసరి చేస్తూ అతి



కష్టమైన మల్కంబ్ క్రీడను నేర్పడం అభినందనీయమని అన్నారు. మునుముందు అన్ని క్రీడలలో జాతీయ స్థాయిలో ట్రినిటీ విద్యార్థులు నిలబడాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిఈ టి సంఘ కార్యదర్శి కృష్ణమూర్తి , ఎస్‌జిఎఫ్ మండల అధ్యక్షులు బిక్కు నాయక్ , ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల,కోచ్ గోపాల్, మహేష్, కిరణ్, సుమతి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అండర్ 14 బాలికలు టీం ఛాంపియన్ షిప్ రెండవ స్థానం ,అండర్ 17 బాలికల విభాగం టీం ఛాంపియన్షిప్ రెండవ స్థానం ,అండర్ 19 టీం ఛాంపియన్షిప్ మొదటి స్థానం ,అదేవిధంగా అండర్ 14 బాలుర టీం ఛాంపియన్షిప్ రెండవ స్థానం,అండర్ 17 బాలుర టీం ఛాంపియన్షిప్ మూడవ స్థానంతో పాటు వ్యక్తిగత స్పర్థల నందు అండర్ 14 బాలికల విభాగంలో కె.అక్షిత మూడవ స్థానం బ్రౌన్జ్,అండర్ 17 బాలికల విభాగంలో ఎన్.లోహిత మూడవ స్థానం బ్రౌన్జ్, 19 బాలికల విభాగంలో ఎం.సహస్ర మొదటి స్థానం బ్రౌన్జ్, అండర్ 17 బాలుర విభాగంలో ఎస్ శ్రీహర్ష మూడవ స్థానం బ్రౌన్జ్ మెడల్స్ పొందారు.



## పనస గింజలు తింటే..
# ఇన్ని లాభాలా..!

**- తెలిస్తే ఇక అస్సలు పడేయరు**

పనస పండు.. దాదాపు అందరికీ తెలుసు.. దాని రుచి, సువాసన మనకు అంత దూరం నుంచే నోరూరించేలా చేస్తుంది. రుచికి మాత్రమే కాదు.. పనస పండు ఆరోగ్యానికి కూడా చాలా మంచి చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, చాలా మంది పనస తొనలు తిని.. గింజలు పడేస్తుంటారు. పనస పండులోని పోషకాలతోపాటు.. వాటి గింజల వల్ల కలిగే ఉపయోగాలను కూడా మనం తెలుసుకోవాలి. పనస గింజల్లో బోలెడు పోషకాలుంటాయని, దీని గింజలు కూడా మీ శరీరానికి అద్భుతాలను చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యకరమైన కొవ్వులు ఒమేగా3, ఒమేగా 6 వంటి వాటితో పాటు విటమిన్లు ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. పనస గింజలలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుందని.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

పనస గింజల్లో ప్రొటీన్లు, ఫైబర్?, ఆరోగ్యకరమైన కొవ్వులు ఒమేగా3, ఒమేగా 6 వంటి వాటితో పాటు విటమిన్లు %ూ,జ,జు,దీ%, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. పనస గింజలలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుందని.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

పనస గింజలలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి మేలు చేస్తుంది. పనస గింజలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.

పనస గింజలలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి మేలు చేస్తుంది. పనస గింజలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.


పనస గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. పనస గింజలలో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన ఖనిజాలు. పొటాషియం రక్తనాళాలను సడలించి గుండె వ్యవస్థను మెరుగ్గా ఉంచుతుందని వివరిస్తున్నారు. పనస గింజలలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించేలా చేస్తాయి. పనస గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. పనస గింజలలో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన ఖనిజాలు. పొటాషియం రక్తనాళాలను సడలించి గుండె వ్యవస్థను మెరుగ్గా ఉంచుతుందని వివరిస్తున్నారు. పనస గింజలలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించేలా చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి పనస గింజలు తీసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఎందుకంటే పనస గింజలలోని ఫైబర్.. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. తద్వారా అతిగా తినడాన్ని నివారించడంలో, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పనస పండు గింజలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్రరక్తకణాలను పెంచడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గాలనుకునే వారికి పనస గింజలు తీసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఎందుకంటే పనస గింజలలోని ఫైబర్.. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. తద్వారా అతిగా తినడాన్ని నివారించడంలో, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పనస పండు గింజలలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్రరక్తకణాలను పెంచడంలో సహాయపడుతుంది.

చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: పనస గింజలలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. అవి చర్మం స్థితిస్థాపకతను మెరుగుపరచడంలో, ముడతలను తగ్గించడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో సాయపడతాయని చెబుతున్నారు.

చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: పనస గింజలలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. అవి చర్మం స్థితిస్థాపకతను మెరుగుపరచడంలో, ముడతలను తగ్గించడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో సాయపడతాయని చెబుతున్నారు.

# యువతలో గుండెపోటు ఎందుకు పెరుగుతోంది..



మారుతున్న జీవన విధానంలో గుండెపోటుతో మరణించే వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం లైఫ్ స్టైల్ కారణంగా గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో ఆరోగ్యంగా

**ఉండేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి..**

ఇటీవల కాలంలో గుండెపోటుతు మరణించే వారి సంఖ్య పెరిగిపోతోంది. గుండెపోటు ఎప్పుడు వస్తుందో? తెలియని పరిస్థితి. యువకులను సైతం వదలడం లేదు. ఆరోగ్యంగా ఉన్నారనుకున్న సెలబ్రెటీలు, క్రికెట్ ప్లేయర్లు దీనిబారిన పడుతున్నారు. తాజాగా పుణె వేదికగా ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఓ క్రికెటర్ మైదానంలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. అప్పటివరకూ తమతో ఆడుతున్న ఆటగాడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. 35 ఏళ్ల ఇమ్రాన్ పటేల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. కాసేపటికే ఎడమవైపు ఛాతీలో నొప్పిగా ఉందంటూ సహచరులకు చెబుతూ కుప్పకూలాడు. అయితే గుండెపోటుతో మృతి చెందినట్లు గుర్తించారు. ఇలా యువతలో గుండెపోటు కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఈ రోజుల్లో యువతలో గుండెపోటు కేసులు ఎందుకు పెరుగుతున్నాయి.. దాని నుండి రక్షించుకుడం ఎలా అనే విషయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. వైద్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం..

**ఒత్తిడి:** బాధ్యతల బారం లేదా ఇతర కారణాల వల్ల, ఎవరైనా ఒత్తిడి సమస్యను ఎదుర్కొంటారు. ఒత్తిడి పెరిగితే అది డిప్రెషన్ వంటి తీవ్రమైన సమస్యలను సృష్టిస్తుంది. దీంతో చాలా మంది యువతలో ఒత్తిడి కారణంగా గుండెపోటు వస్తుంది.

**ఆహారం:** ఇప్పుడున్న బిజీ లైఫ్‌లో చాలా మంది యువత తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. చాలా సార్లు ప్రజలు బయటి నుంచి జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ తినేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ రకమైన ఆహారం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో అధిక బీపీ, ఇతర సమస్యలు తలెత్తుతాయి. దీని కారణంగా గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

జీవనశైలి: నేటి యువతలో చాలా మంది జీవనశైలి చాలా చెడిపోయింది. సరైన సమయంలో నిద్రపోకపోవడం, సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. బిజీ షెడ్యూల్ కారణంగా యువత తమ జీవనశైలిపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. అయితే ఈ పొరపాటు మిమ్మల్ని గుండెపోటు పేషెంట్‌గా మార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నివారించేందుకు మార్గాలు:**

చురుకుగా ఉండండి: మీరు ఎంత బిజీగా ఉన్న చురుకుగా ఉండేందుకు ప్రయత్నించాలి. ఇంట్లోనే ఉండి వ్యాయామం, యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. యోగా మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు మానసికంగా కూడా ప్రశాంతతను అందిస్తుంది. పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు ఎక్కువగా తినండి. ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని మాత్రమే తినండి, ఎక్కువ నీరు తాగండి. బయటి ఫుడ్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# గింజలే అని చిన్న చూపు చూడకండి..



చలికాలంలో పొడి వాతావరణం కారణంగా రోగాల బారిన పడే ప్రమాదముంది. జలుబు,దగ్గు, శ్వాసకోస సమస్యలు,గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇంకా ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. ఆరోగ్యమే మహాభాగ్యం ఉంటారు. ప్రస్తుత బిజీ లైఫ్ స్టైల్‌లో ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. ఆరోగ్యంగా లేకపోతే ఆర్థికంగా, శారీరకంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక చలికాలం మొదలైంది. చలికాలంలో పొడి వాతావరణం కారణంగా రోగాల బారిన పడే ప్రమాదముంది. జలుబు, దగ్గు, శ్వాసకోస సమస్యలు, గొంతు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. ఇలాంటి ఆరోగ్య సమస్యలకు చెక్ చెప్పడానికి కొన్ని ఫుడ్స్ ఆహారంలో చేర్చుకోవాలి. వంటింట్లో దొరికే చిన్న గింజలు ఎన్నో వ్యాధుల పనిపడతాయి. చలికాలంలో ఈ గింజల్ని ఒక స్పూన్ తింటే చాలు. కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. ఇంతకీ ఆ గింజలు ఏంటి అనుకుంటున్నారు. నువ్వులు. అవును మీరు వింటున్నది నిజమే.! ఈ చిన్న గింజల్లో ఒక గ్లాస్ పాల కంటే 8 రెట్లు కాల్షియం ఎక్కువగా ఉంది. కాల్షియం మాత్రమే కాదు. నువ్వుల్లో ప్రోటీన్, ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ఐరన్, జింక్స్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నువ్వుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో ఒక స్పూన్ నువ్వులు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

**కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి..**

నువ్వులు.. కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గించడంలో ముందుంటాయి. అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరిడ్‌తో బాధపడేవాళ్లు.. మీ ఆహారంలో నువ్వులు భాగం చేసుకుంటే సరిపోతుంది. హార్ట్ పేషెంట్ అయితే.. నువ్వులు తీసుకోవడం చాలా లాభం. ఎందుకంటే నువ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గిస్తాయి. దీంతో, గుండె జబ్బులు.. స్ట్రోక్ వంటి ముప్పు నుంచి మీరు తప్పించుకోవచ్చు. నువ్వుల్లో మన శరీరానికి కావాల్సిన మంచి కొవ్వులు, మోనో అన్‌శాచ్యురేటెట్ కొవ్వులు ఉంటాయి. అంతేకాకుండా లిగ్నన్స్, ఫైటోస్టెరాయిస్ వంటి సమ్మేళనాలు కూడా నువ్వుల్లో లభిస్తాయి. ఈ రెండూ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. రోజూ 40 గ్రాముల నువ్వుల్ని తింటే.. చెడు కొలెస్ట్రాల్ 10 శాతం తగ్గుతుందని నిపుణులు తెలిపారు. మరో వైపు ఈ రోజుల్లో చాలా మంది డయాబెటిస్ మహమ్మారితో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి నువ్వులు ఒక బెస్ట్ ఆప్షన్. నువ్వులు మధుమేహ రోగులకు చాలా మేలు చేస్తాయి. ఇందులో ఉండే ప్రోటీన్, ఫైబర్ రక్తంలో షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. వీటిని రోజూ తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ఒక్కసారి పెరగవు. 100 గ్రాముల తెల్ల నువ్వుల గింజలలో 12 గ్రాముల ఫైబర్, 18 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. అంటే ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ నెమ్మదిగా విడుదల అవుతుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవు.

# ఇది కొత్తిమీర కాదు, అలాంటిదే

## ఈ జ్యూస్ రోజూ ఒక్కగ్లాస్ తాగితే చాలు.. బోలెడన్నీ లాభాలు..!



ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి.. దీని వల్ల గుండెల్లో మంట, నెర్వస్ నెస్, విశ్రాంతి లేకపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. దీనిని నివారించడానికి తక్షణ చికిత్స చాలా ముఖ్యం. ప్రతిరోజూ రాత్రి ఒకగ్లాసు సెలరీ జ్యూస్‌ను తాగితే చాలా సమస్యల నుంచి బయటపడొచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. అసలు సెలరీ అంటే ఏమిటి..? ఈ జ్యూస్ తాగటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

సెలరీ అనేది అపియాసి కుటుంబానికి చెందిన కూర. ఇది చూడడానికి కొంచెం కొత్తిమీరలా ఉంటుంది. సెలరీలో పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో ఫైబర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ కె, సి, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. సెలరీ జ్యూస్ తరచూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని, శరీరానికి కావలసిన పోషకాలు అందించవచ్చని నిపుణులు అంటున్నారు.

సెలరీ అనేది అపియాసి కుటుంబానికి చెందిన కూర. ఇది చూడడానికి కొంచెం కొత్తిమీరలా ఉంటుంది. సెలరీలో పోషకాలు అధికంగా ఉంటాయి. దీనిలో ఫైబర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ కె, సి, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. సెలరీ జ్యూస్ తరచూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని, శరీరానికి కావలసిన పోషకాలు అందించవచ్చని నిపుణులు అంటున్నారు. సెలరీ జ్యూస్‌ని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. సెలరీలో థైమోల్ అనే మూలకం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. సెలరీ కడుపులో ఉన్న యాసిడ్‌ను తటస్థీకరించడంలో సహాయపడుతుంది. ఇది గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. సెలరీ జ్యూస్‌ని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. సెలరీలో థైమోల్ అనే మూలకం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. సెలరీ కడుపులో ఉన్న యాసిడ్‌ను తటస్థీకరించడంలో సహాయపడుతుంది. ఇది గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. సెలరీ ఎసిడిటీ సమయంలో కలిగే భయం, విశ్రాంతి లేకపోవడం నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కూడా సెలరీ చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది.

ఇదీ కాకుండా, ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో కూడా సెలరీ సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, సెలరీ మహిళలకు కూడా చాలా ఉపయోగకరం. ఇది పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. సెలరీ ఎసిడిటీ సమయంలో కలిగే భయం, విశ్రాంతి లేకపోవడం నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కూడా సెలరీ చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఇదీ కాకుండా, ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో కూడా సెలరీ సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, సెలరీ మహిళలకు కూడా చాలా ఉపయోగకరం. ఇది పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. సెలరీలో అధిక స్థాయిలో ఆండ్రోస్టెనోన్, ఆండ్రోస్టెనాల్ ఉన్నాయి. ఇవి పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచుతాయి. మీరు జుట్టు సమస్యలతో బాధపడుతుంటే మీరు ఆకుకూరలను తినవచ్చు. ఇది జుట్టును బలంగా, మందంగా చేస్తుంది. సెలరీలో అధిక స్థాయిలో ఆండ్రోస్టెనోన్, ఆండ్రోస్టెనాల్ ఉన్నాయి. ఇవి పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పురుషులు, స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచుతాయి. మీరు జుట్టు సమస్యలతో బాధపడుతుంటే మీరు ఆకుకూరలను తినవచ్చు. ఇది జుట్టును బలంగా, మందంగా చేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ శరీరంలో మంటను నివారిస్తుంది. అనారోగ్యాల నుండి రక్షిస్తుంది. ఈ ఆకుపచ్చ కూరగాయలలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ నష్టాన్ని నివారిస్తాయి. జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. ఇందులో అపియుమాన్ అనే సమ్మేళనం ఉంది. ఇది అల్సర్, జీర్ణ సమస్యల వంటి కడుపు సమస్యలను నివారిస్తుంది. అధ్యయనాల ప్రకారం, సెలరీ రక్తపోటు స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది.

ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ శరీరంలో మంటను నివారిస్తుంది. అనారోగ్యాల నుండి రక్షిస్తుంది. ఈ ఆకుపచ్చ కూరగాయలలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ నష్టాన్ని నివారిస్తాయి. జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. ఇందులో అపియుమాన్ అనే సమ్మేళనం ఉంది. ఇది అల్సర్, జీర్ణ సమస్యల వంటి కడుపు సమస్యలను నివారిస్తుంది. అధ్యయనాల ప్రకారం, సెలరీ రక్తపోటు స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది.

సెలరీ హృదయ సంబంధ వ్యాధులకు దారితీసే కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది తక్కువ కేలరీల కూరగాయలు. ఇది బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. సెలరీలో అపిజెనిన్, లుటియోలిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. వీటికి క్యాన్సర్ కణాలతో పోరాడే లక్షణాలు ఉన్నాయి. ఈ జ్యూస్ తరచూ తాగితే.. క్యాన్సర్ ముప్పును దూరం చేస్తుంది.

సెలరీ హృదయ సంబంధ వ్యాధులకు దారితీసే కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది తక్కువ కేలరీల కూరగాయలు. ఇది బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. సెలరీలో అపిజెనిన్, లుటియోలిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. వీటికి క్యాన్సర్ కణాలతో పోరాడే లక్షణాలు ఉన్నాయి. ఈ జ్యూస్ తరచూ తాగితే.. క్యాన్సర్ ముప్పును దూరం చేస్తుంది.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

- తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి
- ఇందిరా మహిళా శక్తి యూనిట్‌లు లాభ సాటిగా నడిచేలా చర్యలు
- కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, నవంబర్29 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శ ుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు, సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్‌ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు. సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలపై అధికారుల పర్యవేక్షణేది



- బీజేపీ మండల అధ్యక్షులు పూర్ణ చందర్

**మహాముత్తారం, నవంబర్ 29 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని పలు వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురవుతుంటే మహాముత్తారం లాంటి మారుమూల మండల కేంద్రాల్లోని వసతిగృహాలపై అధికారుల పర్యవేక్షణ కరువైందని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ఆరోపించారు. అధికారులు ఒక్కరు కూడా మండలంలోని ఏ ఒక్క వసతి గృహన్ని సందర్శన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గురువారం రాత్రి మండలంలోని పెగడపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వసతి గహంలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేదని, పరుపులు లేని బెడ్స్ మీద పడకుంటున్నారని, ఎక్కడ పడితే అక్కడ ఫ్లోర్ పగిలిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు వసతిగృహాన్ని ఒక్క అధికారి వచ్చి సందర్శించికపోవటంతో మండలంలో అసలు అధికారులు ఉన్నారా లేరా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి మహాముత్తారంలో మండలంలోని వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మెనూ పాటించాలి

- తహశీల్దార్ తోట రవీందర్

**మంగపేట, నవంబర్ 29 (నినాదం న్యూస్) :** పాఠశాలలలో మధ్యాహ్న భోజనం వండే నిర్వాహకులు నాణ్యతతో కూడిన మెనూ పాటించాలని మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, మంగపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి భద్రు నాయక్ అన్నారు. మంగపేట మండల వ్యాప్తంగా పాఠశాలలలో మధ్యాహ్న భోజనం వండే నిర్వాహకులకు మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక అధ్యక్షతన శుక్రవారం మంగపేట మండల విద్యావనుల కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, మంగపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి భద్రు నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధంగా వండి వడ్డించాలి, శుభ్రత పాటించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక, కమలాపురం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, రాజుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.బాలాజీ పాల్గొన్నారు.



దేశ చరిత్రలోనే రైతు రుణమాఫీలో

# తెలంగాణ ముందంజ

- రైతును రాజుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- వివి పాలెం సోసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు



**ఖమ్మం,నవంబర్ 29(నినాదం న్యూస్):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచారని ఇలాంటి శుభ తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఉండటం ఎంతో సంతోషంగా ఉందని వీవీ పాలెం పీఏసీఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు అన్నారు. శక్రవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల కోసం కాకుండా రైతులను రాజుగా మార్చాలనే సంకల్పంతో వరంగల్ డిక్లరేషన్ వాగ్దానం అమలు చేస్తూ ఏక కాలంలో 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసారు. మహబూబ్ నగర్‌లో రైతు పండుగ ఉత్సవాల్లో మిగతా నాలుగు లక్షల మందికి రుణ మాఫీ చేయటం పట్ల ఖమ్మం జిల్లా రైతాంగం పక్షాన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీ రైతు భరోసా రైతు బీమా పథకాలు సన్న వడ్లకు బోనస్ అమలు చేయటంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందిస్తారని తెలిపారు. దేశానికే మార్గదర్శిగా ఆయిల్ పామ్ సాగు విస్తరణకు మంత్రి తుమ్మల పట్టుదలగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ముందు తరాలకు గుర్తుండేలా చరిత్రలో నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతు రాజ్యంగా మారగా మహాబూబ్ నగర్‌లో జరుగుతున్న రైతు పండుగ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరవ్వాలని సైదు బాబు కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రావూరి కరుణ పీఏసీఎస్ డైరెక్టర్లు గుండె ఆదినారాయణ, మొర్రి మేకల నాగేశ్వర రావు, కాంగ్రెస్ నేతలు నల్లమల్ల ఆనంద్ , చంద్ర రాంబాబు, సంక్రాంతి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**ఆళ్లపల్లి నవంబర్ 29 నినాదం న్యూస్** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంబేద్కర్ నగర్లోని శుక్రవారం మాల మహానాడు మండల అధ్యక్షులు కర్నపల్లి సుధాకర్, కార్యదర్శి వేమూరి సత్యం, పాదయాత్ర జిల్లా సభ్యులు పరమ ప్రభాకర్ ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభ కరపత్రాలను, వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. తదనంతరం ఈ సందర్భంగా కరకపల్లి సుధాకర్ మాట్లాడుతూ... డిసెంబర్ 1న సికింద్రాబాద్ ఫేవరెట్ గ్రౌండ్లో జరగబోయే మహాసంగ్రామ సింహ గర్జన మహాసభకు మాల కమ్యూనిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా ప్రతిగ్రామం నుండి, ప్రతికుటుంబం నుండి ఒక్కరు, ఇద్దరికీ తగ్గకుండా సింహ గర్జన సభకు విచ్చేసి, సింహ గర్జన సభను కన్నుల పండుగలా విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సభ ద్వారా కేంద్రం, రాష్ట్రాల కళ్ళు తెరిపించేలా, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాలల సత్తాను చాటేందుకు, ఈ సమావేశం సభ, ఎంతో కీలకంగా మారనున్నదని చెప్పారు. మాలల భవిష్యత్ తరాల పిల్లలు, విద్యార్థులు, ప్రజల కోసం సింహ గర్జన సభను ప్రతి ఒక్కరూ స్నేహభావంగా మలుచుకునేలా మాలలందరం ఉవ్వెత్తున ఎగిసిపడుతూ శనివారం సాయంత్రం వివిధ వాహనాలు, రైలు మార్గం గుండా అధిక సంఖ్యలో పాల్గొని మాలల దమ్ము ధైర్యాన్ని అధికార ప్రభుత్వ నాయకులతో పాటుగా ఎస్సీ వర్గీకరణను ప్రోత్సహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు సైతం దిమ్మతిరిగేలా మాలల సింహగర్జన సభ నిర్వహించాలని, దానికి మీ వంతు కదం తొక్కుతూ, లక్షలాదిమంది తరలి రావాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లకుమల్ల శేఖర్, గాడుదుల ప్రసాద్, పరమ స్వామిదాస్, చిరంజీవి, దాసు, మల్లిపెద్ది కిషోర్, రాము, రత్తయ్య, భరత్ చంద్ర (జోజి), దానియేలు, తదితరుల పాల్గొన్నారు.

# ఉసిరిక వనంలో ధ్యాన సాధన



**కాటారం, నవంబర్ 29, నినాదం న్యూస్** కాటారం ధ్యాన సాధకులు మండలంలోని మేడిపల్లి అటవీ ప్రాంతంలో గల ఉసిరిక వనంలో ధ్యాన సాధనను శుక్రవారం నిర్వహి ంచుకున్నారు. కాటారం మండలంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు కలిసి కార్తీక వనభోజనంలను ఉసిరిక వనంలో చేసినట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ తెలిపారు. ధ్యానమునకు సహకరించిన వారందరికీ బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ దివ్య మంగళ ఆశీస్సులు ఉండునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండలానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 29 నినాదం న్యూస్** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జక్కలి గోపి సోదరి అశ్విని వివాహం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబాయి గూడెం గ్రామానికి చెందిన కడారి మధు తో గురువారం వివాహం జరిగింది. నూతన వధూవరులను తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం ఆశీర్వదించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ జీడి బిక్షం, నాయకులు కల్లెట్లపల్లి శోభన్ బాబు, బంగారి శ్రీనివాస్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.



# భరించగలిగేలా..!

- వణికించే చలిలో స్వెటర్ ఎంతో బెటర్
- పెరిగిన ఉన్ని దుస్తుల కొనుగోళ్లు
- రహదారుల వెంట విక్రయాలు
- కోదాడలో టిబెటిన్ల ప్రత్యేక స్టాళ్లు



**కోదాడ,నవంబర్ 29 (నినాదం న్యూస్):**
గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో ఇంటి నుంచి బయటకు రావాలంటే చలి వణికిస్తుండడంతో స్వెటర్ ఎంతో బెటర్ అనకతప్పదు. పగలు ఎండ ఉన్నప్పటికీ చలి వాతావరణం మాత్రం ఉంటుంది. ఇక సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు కూడా తీవ్రత తగ్గడం లేదు. సాయంత్రం నుంచి రాత్రి తెల్లవారు జామున వరకు వివిధ రకాల పనులకు వెళ్లేవారు, ప్రయాణికులు తమ వెంట చలి దుస్తులు తప్పకుండా తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈనేపథ్యాన కోదాడ పట్టణంలో పలు ప్రాంతాలు, రహదారుల వెంట ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విక్రయదారులు చలి దుస్తులు విక్రయిస్తున్నారు. ఇవి ముఖ్యంగా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఎల్ఐసి ఆఫీస్ పరిసర ప్రాంతాలలో, సూర్యాపేట రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ ప్రాంగణంలో నవంబర్ ఆరంభం నుంచి చిన్నచిన్న స్టాళ్లు ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నారు.

**టిబెటిన్ల దుస్తులు ప్రత్యేకం..**
పెరిగిన చలితో చలి దుస్తులకు డిమాండ్ బాగా పెరిగింది. ఢిల్లీ, కశ్మీర్ రగ్గులు, స్వెటర్లు, మఫ్లర్లు, మంకీ క్యాప్లు, గ్లాజుల పేరిట వ్యాపారులు విక్ర యాలు చేపడుతుండగా.. సాయంత్రం వేళల్లో విక్ర యాలు అధికంగా ఉంటున్నాయి. ఉన్నితో తయారు చేసిన నాణ్యమైన దుస్తులను కొనుగోలు చేస్తు న్నారు. చలి దుస్తులకు టిబెటిన్లు ప్రత్యేకం కావడంతో శీతాకాలం వచ్చిందంటే నాలుగు నెలలు ఆ కుటుంబాలు కోదాడ ను తమ సొంత గడ్డగా భావించి విక్రయాలు చేపడతారు. ఢిల్లీ, కశ్మీర్ వంటి ప్రాం తాల్లో ప్రత్యేకంగా చలి దుస్తులు తయారు చేయించి ప్రతి ఏటా 10 టిబెట్ కుటుంబాలు వలస వచ్చి ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు.

**నాణ్యత ఆధారంగా..**
చలి దుస్తుల రకాలు, నాణ్యతలను బట్టి ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నారు. రగ్గులు రూ. 900 నుంచి రూ. 2 వేలు ఆ పైన ధరలు ఉండగా.. పెద్దవారికి స్వెటర్లు రూ.450 నుంచి రూ. 1000ల వరకు, మంకీ క్యాప్లు రూ.10 ఆపైన, గ్లౌజులు రూ.70 నుంచి రూ.120ల వరకు విక్రయిస్తున్నారు. ఇక పిల్లలకైతే రూ. 400ల నుంచి రూ.600ల వరకు, మహిళల స్వెటర్లు రూ.500ల నుంచి రూ.1,200ల వరకు విక్రయిస్తున్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యం మిల్లుకు పంపాలి

**- రైతుకు ధాన్యం పైకం వెంటనే అందాలి : అడిషనల్ కలెక్టర్**

**కారేపల్లి నవంబర్ 29 నినాదం న్యూస్**
ధాన్యం విక్రయించిన రైతుకు పైకం వెంటనే అందేలా ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ సూచించారు. శుక్రవారం సింగరేణిలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఖనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ఎంత ధాన్యం వచ్చింది, కొనుగోలు, మిల్లు సరఫరా వివరాలను ఐకేపి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వాహణ, ట్యాబ్ ఎంట్రీల పట్ల సంపతృప్తి వ్యక్తం చేశారు. రైతుకు ఎలాంటి ఇబ్బంది లేదని, నాణ్యత ప్రమాణాలతో ధాన్యం తీసుకవస్తే మద్దతు ధరతో పాటు, బోనస్ కూడా వెంటనే జమ అవుతుందన్నారు.

**మధ్యాహ్న భోజన తనిఖీ**
కారేపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు.వంటలను పరిశీలించిన ఆమె విద్యార్ధులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం తయారి, వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. మధ్యాహ్న



భోజనంలో రాజీ లేకుండా నాణ్యతతో విద్యార్ధులకు వడ్డించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీవో జీ.సురేందర్, ఎంఈవో జయరాజ్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, డిప్యూటీ తహసీల్ధార్ కే.లక్ష్మి, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, సీసీ చ్కైతన్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి**
**డా, గోపాల్‌రావు**

**ములుగు ప్రతినిధి, (నినాదం):**
జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని, రాబోయే రోజుల్లో కుష్టురహిత జిల్లాగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా, గోపాలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంపై ఒకరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిర్దిష్టమైన సూక్ష్మ ప్రణాళికలను ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు




చేసుకొని దానికి అనుగుణంగా కుష్టు వ్యాధిని నిర్మూలించాలని ఆయన అన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొని కొత్త కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందుల పంపిణీ చేసి వ్యాధిని నయం చేయాలని తెలిపారు. శిక్షణ పొందిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధిగ్రస్తులను ఎలా గుర్తించాలో శిక్షణ ఇచ్చి, నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం డిసెంబర్ 2 నుండి 15 వరకు గ్రామాలలో ఆశా కార్యకర్తలు టీంలు ఏర్పడి రోజుకు 20 ఇండ్ల చొప్పున సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, కుష్టు టీబి కీటకజనిత నియంత్రణ జిల్లా అధికారి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ, ఇంచార్జీ డెమో సంపత్, డిపి మౌస్ సాంబయ్య ,సంజీవరావు, సత్యనారాయణ, ఏఎంఒ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.

# వృద్ధుడి ఆత్మహత్య

**చౌటుప్పల్,నవంబరు29(నినాదంన్యూస్):**
చౌటుప్పల్ మండలం జ్కకేసారం గ్రామంలో అనారోగ్యంతో ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. జ్కకేసారం గ్రామానికి చెందిన సల్వాది శంకరయ్య (65) ఐద ఐదారు నెలల నుండి అనారోగ్య కారణాలతో



జీవితంపై విరక్తి చెంది విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం మృతుడి కొడుకు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# గొండ్రియాల సొసైటీలో ఘనంగా ప్రజా విజయోత్సవం




**కోదాడ (అనంతగిరి),నవంబర్ 29 (నినాదం న్యూస్):**
అనంతగిరి మండలం గొండ్రియాల ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం ప్రజా విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ నెల్లూరు ఉషారాణి మాట్లాడుతూ.... సహకార సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రైతుల ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు సొసైటీ ఎప్పుడు ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పూర్ణయ్య,సొసైటీ డైరెక్టర్లు,సీఈవో మట్టపల్లి రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో వసతులు కల్పించాలి : పివైఎల్



**కారేపల్లి నవంబర్ 29 నినాదం న్యూస్:**
ప్రభుత్వ వసతి గృహాలలో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి డిప్యూటీ తహసీల్ధార్ కే.లక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. హాస్టల్స్‌లో కనీస వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పీవైఎల్ జిల్లా నాయకులు భూక్యా శివ మాట్లాడుతూ హాస్టల్స్‌లో వసతుల కల్పనలో పాలకులు చిత్తశుద్ధి లేదన్నారు. కారేపల్లిలోని బీసీ హాస్టల్ అద్దె భవనం అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 ఏండ్లుగా కారేపల్లిలో బీసీ హాస్టల్ అద్దె భవనంలోనే నడుస్తుందని దానికి పక్కా భవనం కట్టించాలని ధ్యేస పాలకులను లేక పోవటం విచారకరమన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌పై పర్యవేక్షణ లేదని, మెనూ అమలు జరగటం లేదని విమర్శించారు. చలికాలం లో విద్యార్థులు దుప్పట్లు లేక ఇక్కట్లు పడుతున్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ప్రవీణ్, నాగరాజు, పవన్, విగ్నేష్, ఉదయ్ కిరణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.


# మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో గిరిజన బాలుర విద్యార్థుల ప్రతిభ



**కాటారం, నవంబర్ 29, నినాదం న్యూస్**
మండలస్థాయి కాటారం జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల లో జరిగినటువంటి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో వివిధ స్కూల్ నుండి 55 మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో నుండి కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చ్ మొదటి స్థానం ఎన్. మణిదీప్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ మరియు రెండో స్థానం జి. మేఘన ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ మూడో స్థానం ఏ. మహేందర్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ గెలుపొందినట్లు ప్రిన్సిపల్ బి లాలు శు క్రవారం ప్రకటనలో తెలిపారు. దీనితో కళాశాల ప్రిన్సిపాల్ బి. లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ప్రజా విజయోత్సవం

**చింతపల్లి, నవంబర్ 29 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రజా విజయోత్సవం, రైతు పండుగ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల మేర రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో 6000 కింటల్లా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన వరి వంగడాలను 20 టన్నుల వరకు అందించామన్నారు. 780 టన్నుల యూరియా, 280 టన్నుల కాంప్లెక్స్ ఎరువులను రైతులకు సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. 524 మంది రైతులకు సుమారు నాలుగు కోట్ల రూపాయలను రుణమాఫీ చేసినట్లు ఆయన తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ. ఎం. రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్‌తో గురుకులాల్లో సైకోరావు కుట్రలు

**- ఫుడ్ పాయిజన్ దుష్ప్రచారపు ఘటనల్లో ఆర్ఎస్పీ పాత్ర - ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపిస్తున్నది**
**- సైకోరావు కుట్రలెన్ని చేసినా.. ఐదేండ్లు రేవంతన్న పాలనే - ప్రజలు ఆశీర్వదీస్తే మరో పదేండ్లు కాంగ్రెస్ పాలనే**
**- కవిత, హరీష్ ఏకమై కేటీఆర్‌ని పక్కనబెడుతున్నారు - కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు**
**- టైం వచ్చినప్పుడ కేసీఆర్ కేటీఆర్ అరెస్టు అవుతారు - మీడియాతో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు**






**హైదరాబాద్:** ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుతో గురుకులాల్లో సైకోరావు కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అంటూ దుష్ప్రచారపు ఘటనల్లో ఆర్ఎస్పీ పాత్ర ఉందని మంత్రి చెప్పారు. ఈ విషయంపై తమకు అన్ని విషయాలు తెలుస్తున్నాయని అందుకే, దీనిపై సమగ్రంగా విచారణ జరిపిస్తున్నామని వివరించారు. సైకోరావు(కేటీఆర్) కుట్రలెన్ని చేసినా.. రాష్ట్రంలో ఐదేండ్లు రేవంతన్న పాలనే అంటూ ఉద్ఘాటించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదీస్తే మరో పదేండ్లు కాంగ్రెస్ పాలనే అంటూ చెప్పుకొచ్చారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో కవిత, హరీష్ ఏకమై కేటీఆర్ ని పక్కనబెడుతున్నారనీ, కేటీ ఆర్తో పార్టీకి నష్టం జరుగుతున్నదనే భావనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు జరుగుతున్నాయని చెప్పారు. శుక్రవారం ఆమె డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం పోవడం నిన్న పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం బీఆర్ఎస్ తుడిచిపెట్టుకపోవడంతో సైకోరావు కేటీఆర్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడని మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై బ్నురద జల్లే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రజలకు లేని పోని అపోహలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుంటే, కేటీఆర్ తన పెయిడ్ సోషల్ మీడియాతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుటీల యత్నాలు పన్నుతున్నారని విమర్శించారు. వాంకిడి ఘటనలో చనిపోయిన విద్యార్థి శైలజ మరణం బాధాకరం అని ఆమె మరణం తర్వాత కుటుంబానికి రూ. రెండు లక్షల పరిహారం, ఒక ఇందిరమ్మ ఇల్లు, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని చెప్పారు. అయినా, గురుకుల విద్యార్థిని మరణాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని సైకోరావు చూస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది మొదటి ఇన్సిడెంట్ అని అయినా తమకు ఈ అంశంలో చాలా బాధ ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో ఆ అమ్మాయికి స్పెషల్ ట్రీట్ మెంట్ ఇచ్చామని, అయినా, ఆ అమ్మాయి చనిపోవడం బాధాకరం అన్నారు. అసలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు జరిగితే ఎవరినైనా ఆదుకున్నారా? ఒక్కసారైనా బాధిత కుటుంబాలను పరామర్శించారా? అని మంత్రి సురేఖ నిలదీశారు. అంత బాధ మీకుంటే ఆ అమ్మాయి కుటుంబానికి సైకోరావు ఒక కోటి రూపాయలు ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వంలో చాలా ఇన్సిడెంట్ లు అయ్యాయి కానీ ఒక్క సారి కూడా అక్కడికి వెళ్ళలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వాంకిడి ఘటన జరిగిన వెంటనే తాము స్పందించామని మంత్రులుగా తానూ, సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ బాధిత కుటుంబాన్ని పరామర్శించామని గుర్తుచేశారు. ఘటనకు బాధ్యులైన అధికారుల ను కూడా సస్పెన్షన్ చేశామన్నారు.

**ఫుడ్ పాయిజన్ అంటూ అదృశ్య శక్తి ప్రభుత్వంపై దుష్ప్రచారం...**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రగతిని ఓర్వలేక గురుకులాలలో ఫుడ్ పాయిజన్ వెనుక ఒక అదృశ్య శక్తి పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని నడవకుండా చేయాలని ఒక ప్రణాళికతో డ్రామాలు చేస్తున్నారని వివరించారు. వికారాబాద్ లగచర్లలో కలెక్టరును మర్డర్ చేయాలని చూశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు అప్పు చేస్తే తాము వాటికి వడ్డీలు కడుతూ మరీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పినా సైకోరావుకు ఇంకా సిగ్గు రాలేదన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల ఉసురు పోసుకోలేదా అంటూ బీఆర్ఎస్ ను ప్రశ్నించారు. గతంలో మహబూబ్ బాద్ లో గిరిజనులను కొట్టించి మళ్ళీ అక్కడ మహా ధర్నా ఎలా చేస్తారని మంత్రి సురేఖ ప్రశ్నించారు. ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వం ఐదు ఏండ్లు అధికారంలో ఉంటుందన్న విషయం కేటీఆర్ కు తెల్వదా అంటూ నిలదీశారు. కేటీఆర్ చెల్లె కవిత జైలులో ఉన్నన్ని రోజులు మంచిగానే ఉన్నాడని, కానీ బయట వచ్చిన నాటి నుండి ఆయనకు భయం పట్టుకుందని సురేఖ చెప్పారు. కవిత, హరీష్ ఒక్కటయ్యారని కేటీఆర్ భయ పడుతున్నట్టు చెప్పారు. కేసీఆర్ కూడా కవితకే ప్రాధాన్యత ఇవ్వడంతో కేటీఆర్ ఆందోళన పడుతున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏమి చేశామో తాము చెబుతామన్నారు.

**గురుకులాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ దోపిడీ...**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. గతంలో ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, గ్యాదరి కిషోర్ లు స్వయంగా అసెంబ్లీలోనే ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. రూ. 99 కోట్ల టెండర్లు ప్రభుత్వ అనుమతి లేకుండా ఖర్చు చేశారని అందులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్టు సురేఖ వ్యాఖ్యానించారు. 103 గురుకుల పాఠశాలల భవనాలు బీఆర్ఎస్ నేతల బంధువుల బిల్డింగులో నడిచాయని వాటికి సంబంధించిన కమిషన్ ఎవరి జేబులోకి వెళ్ళిందో అందరికీ తెలుసు అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన అనుచరగణం లక్షల రూపాయలు వసూలు చేసి గురుకులాల్లో నియామకాలు, టెండర్లు చేశారని అన్నారు. వారంతా ఆర్ఎస్ ప్రవీణ్ కు ఖర్చుల కింద ఇచ్చేవారని తమ ప్రభుత్వం రాగానే వారిని టైట్ చేయడంతో ఈ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళిత ఓటర్లను తన వైపు కు తిప్పుకోని కాంగ్రెస్ పార్టీకి దూరం చేసేందుకు బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేశారని ఎన్నికలు అయ్యాకనే ఆయన బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారన్నారు. ఇప్పుడు గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ అంటూ జరుగుతున్న దుష్ప్రచారం వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆరోపించారు. ఎందుకంటే, గతంలో గురుకులాలను ప్రవీణ్ కుమార్ ఒక మాఫీయాగా నడిపారని అన్నారు. అన్ని గురుకులాల్లోనూ ఆయన పెట్టుకున్న టీమ్లు ఉన్నాయని చెప్పారు. కమ్యూనిటీ రిలేషన్ ఆఫీసర్ ను పెట్టుకుని పెద్ద ఎత్తున్న అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. దీనిపై లోతుల్లోకి వెళ్లి ఆరా తీస్తున్నామన్నారు. ఇక తమ ప్రభుత్వంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న పెయిడ్ సోషల్ మీడియా వాళ్లకు భార్యలు, తల్లులు లేరా అంటూ ప్రశ్నించారు. పరిమితికి మించి ప్రభుత్వంపై కామెంట్స్ చేయడం ఎంత వరకు సబబబు అనేది వాళ్లే ఆలోచించుకోవాలన్నారు. విదేశాల నుంచి కొందరు బీఆర్ ఎస్ కు అనుబంధం సోషల్ మీడియాను నడుపుతూ పోస్టులు పెడుతున్నారనీ, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని చెప్పారు. అలాంటి వారిపై కచ్చితంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు. ఇంకా నాలుగేండ్లు తమకు అవకాశం ఉందని తాము ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు.

**టైం వచ్చినప్పుడు కేటీఆర్ అరెస్టు...**

ఇక మంత్రి కేటీఆర్ అరెస్ట్ అరెస్ట్ అంటూ నిద్రలో కలవరిస్తున్నాడని%ొ% ఎవరికి సమయం వస్తే వాళ్ళు అప్పుడు అరెస్ట్ అవుతారని మంత్రి సురేఖ చెప్పారు. ఆయన చెల్లె కి సమయం వచ్చినప్పుడు ఆమె అరెస్ట్ కాలేదా అని వ్యాఖ్యానించారు. కేటీఆర్%ొ% ఆయన తండ్రి కేసీఆర్‌కి కూడా సమయం వస్తే వారు కూడా అరెస్టు అవుతారని చెప్పారు. ఇక సైకో రావు అండ్ బీఆర్ఎస్ కో కాంగ్రెస్ ప్రభుత్వంపై బట్టగాల్చి మీద వేస్తున్నార న్నారు. హాస్టల్ లలో ఉండే విద్యార్థులను సొంత పిల్లల లెక్క ప్రభుత్వం చూడాలి కానీ గత పదేళ్ళలో ఏనాడు చూడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ఘటన ఒక్కటే జరిగిందని అది కూడా బాధాకరమన్నారు. ఆ అమ్మాయి శైలజకి మెరుగైన చికిత్స అందించినా ఆమె మరణించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. అమ్మాయి చనిపోతే బీఆర్ఎస్ పార్టీ ఏమైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయంలో కస్తూర్బా ఘటన, గురుకులాల్లో ఘటనలు, పెద్ద సంఖ్యలో జరిగాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ప్రతీ ఘటనలో 30 మంది, 20 అంటూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఇక కేటీఆర్ కి పిచ్చి ముదిరిందని మంచి సైక్రియా టిస్ట్ కు చూపించుకో కోవాలని సలహానిచ్చారు. ఎందుకంటే, కేటీఆర్ ఒక సైకో రావు – కలెక్టర్ పట్టుకొని ఉరికించి కొడతామని బట్టలు ఊడదీసి కొడతా అంటున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక సివిల్ సర్వీస్ అధికారిని అలా అనవచ్చా అంటూ నిలదీశారు. మహబూబాబాద్ లో పసిపిల్లలు ఉన్న వాళ్లను సైతం గత ప్రభుత్వంలో జైల్లో పెట్టలేదా అని ప్రశ్నించారు. పక్కా ప్రణాళిక తో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలాగ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా నిఘా పెడుతుందని, అన్ని బయటకు వస్తాయని మంత్రి చెప్పారు. కేటీఆర్ తప్పులు చేశారు అని ఆయనకు తెలుసని అందుకే జైలుకు పోతా.. పోతా.. అని కలువరిస్తున్నారనీ, ఆయనకు నిద్రలో కూడా జైలే గుర్తుకొస్తున్నట్టు ఉందని చెప్పారు. కేటీఆర్ ఏనాడూ ప్రజలను కలువలేదు... ఇప్పుడేమో స్వాతంత్ర సమర యోధుడు లెక్క మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్‌కు కనీసం కామన్సెన్స్ లేదు... ఐదేళ్లు కాకుండా ఎలా ప్రభుత్వాన్ని దింపుతారు? అధికారం కొల్పోగానే ఎముకలు ఇరిగినట్లు కేటీఆర్ ప్రవర్తన ఉందన్నారు.

# రద్దీకి తగ్గట్టు రైల్వేశాఖ ఏర్పాట్లు

## - తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడుపుతున్న రైల్వే శాఖ
## - విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు
## - హిసార్ నుంచి తిరుపతికి రెండు వారంతపు ప్రత్యేక సర్వీసులు



**అమరావతి:** రైళ్లలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రద్దీకి తగ్గట్టు రైల్వే శాఖ ఏర్పాట్లు చేస్తోంది. తాజాగా రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. అదనపు రద్దీ క్లియర్ చేయడానికి హిసార్ నుంచి తిరుపతికి రెండు వారంతపు ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నం వందేభారత్ రైళ్లకు అదనపు కోచ్‌లను తీసుకురానుంది. హిసార్‌లో బయలుదేరే హిసార్- తిరుపతి వీక్లీ స్పెషల్ (04717) రైలు డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 14 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు ప్రతి శనివారం హిసార్‌లో బయలుదేరుతుంది. మరుసటి రోజు ఆదివారం తిరుపతి చేరుకుంటుంది. తిరుపతిలో బయలుదేరే తిరుపతి- హిసార్ వీక్లీ స్పెషల్ (04718) రైలు డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 16 వరకు నడుస్తుంది. ఈ రైలు ప్రతి సోమవారం తిరుపతిలో బయలుదేరుతోంది. మరుసటి రోజు మంగళవారం హిసార్ చేరుకుంది. ఈ రెండు రైళ్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్ తదితర రైల్వే స్టేషన్‌ల్లో ఆగుతాయి. సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య నడిచే (20707) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు కోచ్‌లు జత చేయనున్నారు. ఈ రైళ్లు ప్రస్తుతం 8 కోచ్‌లతో నడుస్తున్నాయి. మరో 8 బోగీలు జత చేయనున్నారు. ఇకనుంచి 16 కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది.సికింద్రాబాద్- విశాఖ మధ్య నడిచే మరో వందేభారత్ రైలు (20833) ప్రస్తుతం 16 బోగీలతో సేవలు అందిస్తోంది. దీనికి మరో 4 జత చేయనున్నారు. దీంతో ఇక నుంచి 20 కోచ్‌లతో సేవలు అందించనుంది. ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి వాల్తేర్ డివిజన్‌లోని విశాఖపట్నం- కిరండూల్ రైళ్లకు స్లీపర్, థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను పెంచింది.విశాఖపట్నం- కిరండూల్ ప్యాసింజర్ స్పెషల్ ( 08551) రైలుకు డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ఒక స్లీపర్ క్లాస్ పెంచనున్నారు. డిసెంబర్ 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 26, 28, 30, జనవరి 1 తేదీల్లో ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను జత చేయనున్నారు. కిరండూల్- విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ ( 08552) రైలుకు డిసెంబర్ 2 నుండి జనవరి 1 వరకు ఒక స్లీపర్ క్లాస్ పెంచుతారు. 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, 31, జనవరి 2 తేదీల్లో ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను జత చేస్తారు. డిసెంబర్‌లో దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో భద్రతా పనులు జరుగుతున్నాయి. దీంతో రైళ్లు నంద్యాల - ధోనే - అనంతపురం సాధారణ రూట్‌కు బదులుగా నంద్యాల - యర్రగుంట్ల - గూటి - అనంతపురం మీదుగా మళ్లించనున్నారు. పూరీ నుండి బయలుదేరే పూరీ - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (22883) రైలు డిసెంబర్ 6న మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే స్టాప్‌ను తొలగించారు. యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరే యశ్వంత్‌పూర్ - పూరీ ఎక్స్‌ప్రెస్ (22884) రైలు డిసెంబర్ 7న మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే స్టాప్‌ను తొలగించారు. హౌరా నుండి బయలుదేరే హౌరా - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (22831) రైలు డిసెంబర్ 4, 11 తేదీల్లో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే, గూటీ స్టాప్‌లను తొలగించారు. యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరే యశ్వంత్‌పూర్ - హౌరా ఎక్స్‌ప్రెస్ (22832) రైలు డిసెంబర్ 6, 13 తేదీల్లో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే, గూటీ స్టాప్‌లను తొలగించారు. ప్రజలు, ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా ప్రయాణాలు చేసుకోవాలని గుంతకల్ రైల్వే డివిజన్ అధికారులు సూచించారు.

# అమరావతిలో నేషనల్ కన్ స్ట్రక్షన్ అకాడమీ

## - అకాడమీ ఏర్పాటుకు కేంద్రం అంగీకారం
## - ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్రం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోంది. తాజాగా అమరావతిలో మరో కేంద్ర సంస్థ నెలకొల్పాలని నిర్ణయించింది. నేషనల్ అకాడమీ అఫ్ కన్‌స్ట్రషన్ ను నెలకొల్పేందుకు కేంద్రం నిర్ణయించిందని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం వల్ల యువత స్కిల్ డెవలప్‌మెంట్‌లో అభివృద్ధిలో ముందడుగు వేస్తామని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైపు అమెరికాలోని గ్రాండ్ క్యాన్యన్ తరహాలో గండికోటను అభివృద్ధి చేసే బాధ్యతను కూడా కేంద్రం తీసుకుంది. గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లను మంజూరు చేసింది. చరిత్రాత్మక గండికోట వైభవాన్ని పునరుద్ధరించడానికి, పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కేంద్రప్రభుత్వం ఆ నిధులు మంజూరు చేసింది. కోట అభివృద్ధితో పాటు స్థానిక నదీ పరివాహక ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఆ నిధులను వినియోగించనున్నారు. గండికోట ప్రాభవం, ప్రాశస్త్యం భవిష్యత్ తరాలకు తెలియజేసేలా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## ప్రారంభానికి సిద్ధమవుతోన్న

# కొత్వాల్‌గూడ ఎకో పార్కు

## - డిసెంబర్ 9న ముహూర్తం!
## - సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు
## - ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా చకచకా ఏర్పాట్లు

**హైదరాబాద్ :** ఔటర్ రింగ్‌రోడ్డు వెంబడి హిమాయత్‌సాగర్ చెంత సిద్ధం చేసిన కొత్వాల్‌గూడ ఎకో పార్కు సందర్శకుల కోసం సిద్ధమవుతోంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 9న దీన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ) చకచక ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో నిర్మాణం చేస్తున్న కాలనీ పార్కులనూ అందుబాటులోకి తేనున్నారు. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని దాదాపుగా 85 ఎకరాల విస్తీర్ణంలో కొత్వాల్‌గూడ ఎకో పార్కుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట హెచ్‌ఎండీఏ ఈ పార్కు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పార్కులో మొదటి దశ పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యాయి. మొత్తం రూ.300 కోట్ల భారీ అంచనా వ్యయంతో దీనిని అంతర్జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారు. నగర శివారు ప్రాంతంలో ఉన్న కొత్వాల్ గూడ ఎకో పార్కును పక్కనే హిమాయత్‌సాగర్ ఉంది. ఏడాది పొడవునా నిండుగా ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది సందర్శకులు ఈ జలాశయం చూసేందుకు వస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలోనే హెచ్‌ఎండీఏ చేపట్టిన ఎకో పార్కుతో ఎంతో మందికి కనులవిందుగా మారనుంది. ఇందులో భాగంగానే అతిపెద్ద అక్వేరియం అత్యంత ప్రత్యేకంగా ఉండనుంది. ఎకో పార్కులో తొలి విడతలో ఎలివేటెడ్ వాక్‌వే(నడక దారి), పక్షుల గ్యాలరీ, వివిధ రకాల పూలతో కూడిన ఉద్యానవనం, బటర్‌ఫ్లై పార్కు, పార్కులో అందంగా తీర్చిదిద్దిన పచ్చికబయళ్లను(గడ్డి) సందర్శకులకు అందుబాటులోకి తేనున్నారు.

# థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వచ్చే ఫ్లైయాష్ పూర్తిగా ఉచితం

## స్థానికులకు ఉపాధి కల్పించేందుకు తీసుకెళ్తున్నాం - జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

**అమరావతి:** సీఎంతో సమావేశమైన అనంతరం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. 'థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వచ్చే బూడిద (ఫ్లైయాష్) పూర్తిగా ఉచితం. పీఎంఈజీపీలో భాగంగా స్థానికులకు ఉపాధి కల్పించేందుకు దీన్ని తీసుకెళ్తున్నాం. ఈ అంశాలపై సీఎం ఆదేశాల మేరకు వచ్చి వివరణ ఇచ్చాం. జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్ద లేఖ రాశారు. లేఖ రాసిన వారు స్వయంగా రావాలి కదా.?. విలువ లేని ఫ్లైయాష్ గురించి వివాదం తీసుకొచ్చారు. బూడిదను దూరంగా తీసుకెళ్లడం దేనికి.?. స్థానికులకు ఇచ్చిన తర్వాతే ఇతరులకు ఇవ్వాలని సీఎంకు తెలిపాం. దీనిపై మా వివరణ విన్న సీఎం.. పోలీస్, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అందరి నుంచి వివరాలు తెలుసుకుని వివాదం పరిష్కరిస్తామన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ఆయన ప్రాంతంలో ఉంది కాబట్టే ఫ్లైయాష్ అడుగుతున్నారు. ఏదైనా జేసీ ప్రభాకర్ రెడ్డి కూడా సీఎం వద్దకు వచ్చి పూర్తి వివరాలు ఇవ్వాలి. కానీ ఎందుకు రాలేదు.?. లేఖ మాత్రమే ఇచ్చి ఊరుకున్నారు.' అని ఆదినారాయణరెడ్డి ప్రశ్నించారు. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్టీపీపీ) ఫ్లైయాష్ వివాదం సచివాలయానికి చేరింది. సీఎం చంద్రబాబు పిలుపుతో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి , భూపేష్ రెడ్డి సచివాలయానికి వచ్చి సీఎంతో సమావేశమయ్యారు. తాను జ్వరం వల్ల హాజరు కావడం

లేదని జేసీ ప్రభాకర్‌రెడ్డి సమాచారం ఇచ్చారు. ఫ్లైయాష్ కాంట్రాక్టులో నేతల మధ్య వివాదంతో కూటమి ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటోందని ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నేతలతో చర్చించేందుకు సిద్ధమయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, పెద్దారెడ్డిలు సిమెంట్ పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గీయులు బూడిదను తరలించడం ప్రారంభించారు. దీనిపై ఇటీవల ఆదినారాయణరెడ్డి వర్గీయులు అడ్డు చెప్పడంతో వివాదం ముదిరి పాకాన పడింది. ఆదినారాయణరెడ్డి వర్గీయులు సరఫరా చేసే బూడిదను తాడిపత్రి పరిసరాల్లోని సిమెంట్ పరిశ్రమలకు సరఫరా కాకుండా ప్రభాకర్ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో వివాదం రేగగా.. పంచాయతీ సీఎం వద్దకు చేరింది. ఆయన వారితో చర్చించారు. కాగా ఈ సమావేశానికి జేసీ ప్రభాకర్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఆయన ఇలాకాలో అల్ట్రాటెక్ పరిశ్రమ ఉంది. అయితే, థర్మల్ విద్యుత్ కేంద్రం మాత్రం జమ్మలమడుగు పరిధిలో ఉంది. అక్కడి నుంచి ఫ్లైయాష్‌ను తాడిపత్రికి సమీపంలోని సిమెంట్ పరిశ్రమకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఒక నియోజకవర్గంలో బూడిద దొరుకుతుండగా.. మరో నియోజకవర్గంలోని పరిశ్రమకు ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలోనే నేతల మధ్య బూడిద తరలింపు విషయంలో వివాదం నెలకొంది.

## హెచ్‌పీ బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు..
### రూ.8 వేల వరకూ
# క్యాష్ బ్యాక్



గ్లోబల్ టెక్ దిగ్గజం హెచ్‌పీ తన లాప్‌టాప్‌లు, డెస్క్ టాప్ కంప్యూటర్లపై ఆకర్షణీయ క్యాష్ బ్యాక్ ఆఫర్లు ప్రకటించింది. తన బ్లాక్ డే ఆఫర్ల కింద సెలెక్టెడ్ లాప్ టాప్ లు, డెస్క్ టాప్ కంప్యూటర్లపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఓపెన్, విక్టస్, స్పెక్ట్రే, పెవిలియన్, ఎన్వే సిరీస్ లాప్ టాప్ లు, డెస్క్ టాప్ కంప్యూటర్లపై ఆకర్షణీయ ఆఫర్లు ప్రకటించింది. ఇది పరిమిత ఆఫర్ అని, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్డు యూజర్లకు ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది.

ఈ నెల 27 నుంచి డిసెంబర్ రెండో తేదీ వరకూ భారత్ కస్టమర్లకు బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు లభిస్తాయని తెలిపారు. రూ.79,999, అంతకంటే ఎక్కువ లావాదేవీలు జరిపితే రూ.5,000 ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ ఉంటుంది. లావాదేవీల విలువ రూ.99,999, అంతకంటే ఎక్కువగా ఉంటే రూ.8000 క్యాష్ బ్యాక్ లభిస్తుంది.

హెచ్‌పీ విక్టస్, హెచ్‌పీ ఓమెన్ 16, హెచ్‌పీ ఓమెన్ 17, హెచ్‌పీ ఓమెన్ ట్రాన్స్ కెండ్ 14, హెచ్‌పీ ఓమెన్ 35ఎల్ గేమింగ్ డెస్క్ టాప్ కంప్యూటర్ పై ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. హెచ్‌పీ ఓమెన్ ట్రాన్స్ కెండ్ 14 విత్ షాడో బ్లాక్ ఆప్షన్ రూ.1,74,999 నుంచి ప్రారంభం అవుతుంది. హెచ్‌పీ నుంచి వచ్చే ఇతర పర్సనల్ కంప్యూటర్లు %-% హెచ్‌పీ ఓమినీ బుక్ ఆల్ట్రా ఫ్లిప్, హెచ్‌పీ ఓమినీ బుక్ ఎక్స్, హెచ్‌పీ పెవిలియన్ ప్లస్ 14, హెచ్‌పీ ఎన్వీ ఎక్స్360, హెచ్‌పీ స్పెక్ట్రే ఎక్స్360, హెచ్‌పీ ఎలైట్ బుక్ ఆల్ట్రా జీ1క్యూ, హెచ్‌పీ డ్రాగన్ ఫ్లై జీ4 లపై డీల్స్ ఉన్నాయి. ఇక హెచ్‌పీ ఓమినీ బుక్ ఆల్ట్రా ఫ్లిప్ 14 ఆల్ట్రా 7 పీసీ ధర రూ.1.81,999, హెచ్‌పీ ఓమినీ బుక్ ఎక్స్ ధర రూ.1,39,999 నుంచి ప్రారంభం అవుతుంది.

# మెంతికూర మటన్ కీమా..

## మీరూ ట్రై చేయండి..!

ఎంత నాన్ వెజ్ ప్రియులకు అయినా ఎప్పుడూ అచ్చం మాంసం వంటలు తినడంవల్ల బోర్ కొడుతుంటుంది. అంతేగాక అచ్చం మాంసం వంటలు తినడం వల్ల రక్తంలో కొవ్వు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ కారణంగానే ఈ మధ్య మాంసంతోపాటు ఆకు కూరల్లో, కూరగాయల్లో కలుపుకుని వండుకోవడం ఎక్కువైంది. మెంతి కూర, మటన్ కీమా మిక్స్‌డ్ కర్రీ కూడా ఈ కోవకు చెందినదే. మటన్ కీమాను మెంతి కూరతో కలిపి వండటంవల్ల కూర రుచిగా ఉండటమేగాక, మన శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. మరి ఈ స్పెషల్ కర్రీని ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..



### కావాల్సిన పదార్థాలు

శుభ్రంగా కడిగి పెట్టుకున్న మటన్ కీమా 250 గ్రాములు
రెండు కట్టలు శుభ్రం చేసి పెట్టుకున్న మెంతి కూర
సరిపడా అల్లం వెల్లుల్లి పేస్ట్
మటన్ మసాలా, బిర్యానీ ఆకులు
కొద్దిగా పసుపు, తగినంత కారం, ఉప్పు, ధనియాల పొడి

### తయారీ ఇలా..

కుక్కర్‌లో కొద్దిగా నూనె పోసి శుభ్రం చేసి పెట్టుకున్న మటన్ కీమాను అందులో వేయాలి. దానికి కొద్దిగా అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, కారం బాగా కలిపి మూతపెట్టాలి. నాలుగైదు విజిల్స్ వచ్చే దాకా ఉడికించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత అదే నూనెలో జీలకర్ర వేసి వేయించాలి. తరువాత పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. ఇవి వేగిన తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి.

ఆ తర్వాత మూకుడు పెట్టుకొని సన్నగా తరిగి పెట్టుకున్న మెంతి ఆకులు వేసి బాగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఆ మూకుడులోనే కొద్దిగా నూనె వేడిచేసి హాఫ్ టీ స్పూన్ జీలకర్ర వేయాలి. అవి చిటపట లాడుతుండగా వెల్లుల్లి, అల్లం పేస్ట్, ధనియాల పొడి , ఉల్లిపాయలు, బిర్యానీ ఆకులు, గరం మసాలా వేసి వేయించాలి. తర్వాత ఉడికించి పెట్టుకున్న మటన్ కీమా వేసి నీళ్లు ఇగిరే దాకా సన్న సెగమీద ఉడకనివ్వాలి. చివరగా ముందుగానే వేయించి పెట్టుకున్న మెంతికూర, కొద్దిగా కొత్తిమీర, పుదీనా కూడా వేసి బాగా ఉడకనివ్వాలి. మంచి సువాసనతో కుతకుత లాడుతూ కూర ఉడుకుతుంది.

దీనికి అవసరమైతే రెండు చిన్న టమాటాలను కూడా యాడ్ చేసుకోవచ్చు. కూర పూర్తిగా ఉడికేదాకా మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. అంతే ఎంతో రుచికరమైన మటన్ కీమా మెంతికూర కర్రీ రెడీ..

తర్వాత దీన్ని చక్కని సర్వింగ్ బౌల్‌లోకి తీసుకొని కొత్తిమీర, పుదీనా, ఉల్లిపాయ, నిమ్మ స్లైస్‌లతో అందంగా గార్నిష్ చేయండి. ఈ కూరను రైస్‌తోగానీ, చపాతీలతోగానీ చక్కగా ఆరగించవచ్చు. అన్నం, చపాతీ లాంటి వాటితో తింటే చాలా రుచిగా ఉంటుంది. ఈ విధంగా తయారు చేసిన మటన్ కీమాను ఎవరైనా ఎంతో ఇష్టంగా తింటారు.

# శనగపప్పుతో టేస్టీ స్వీట్..

## 10 నిమిషాల్లోనే ఇలా చేసుకోండి!



### కావలసిన పదార్థాలు

శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

### తయారీ విధానం

శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి.వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం.



సోయగం
Soyagam

# ధనుష్‌తో వివాదం..

## నయనతార కొత్త పోస్ట్ వైరల్

లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌ల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇప్పటికే కోలీవుడ్ రెండు గ్రూప్‌లుగా విడిపోయి కొందరూ నయన్‌కు సపోర్ట్ చేస్తుండగా మరికొందరు ధనుష్‌కి మద్దతుగా నిలుస్తున్నారు. అయితే ఈ వివాదంకి సంబంధించి ప్రస్తుతం కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా.. తాజాగా ధనుష్‌ని పరోక్షంగా ఉద్దేశిస్తూ మరో వివాదాస్పద పోస్ట్ పెట్టింది నయన్.



కర్మ సిద్ధాంతాన్ని ఉద్దేశించి నయన్ పోస్ట్ పెడుతూ.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నాశనం చేస్తే.. దానిని మీరు ఒక అప్పుగా తీసుకోండి. అప్పుడు అది ఏదో ఒక రోజు అప్పుతో సహా తిరిగి మీ దగ్గరికి వస్తుంది అంటూ రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.